ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 04.10.2023 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు నిర్మల్ జిల్లాలో అనేక అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
2. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు నుంచి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తారు.
3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొమ్మిదేళ్ళ పాలనలో తెలంగాణలో 9 లక్షల కోట్ల రూపాయల విలువ గల సంక్షేమ పథకాలను అమలు చేశా0రు.
4. నల్గొండ జిల్లాలో రెండు పడకల ఇళ్ళను విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఈరోజు పంపిణీ చేశారు.

--------

కేటీఆర్-నిర్మల్

నిర్మల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో రాష్ట్ర ఐటి, పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు పాల్గొన్నారు. దిలావార్పూర్ మండలం గుండంపల్లి లో నిర్మించిన శ్రీ లక్ష్మీ నరసిహ స్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. సోన్ మండలం మధపూర్ రోడ్డు విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి , ముధోల్ శాసనసభ్యులు విఠల్ రెడ్డి తదితరలు కార్యక్రమంలో పాల్గొన్నారు పీటీసీ...ఆదిలాబాద్

..................

కామారెడ్డి ...కేటీఆర్

రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కె.తారకరామారావు ఈ మధ్యాహ్నం కామారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మల్టీ జనరేషన్ పార్క్ , పిల్లల పార్క్ , 2 కోట్ల రూపాయలతో నిర్మించిన అంబేద్కర్ భవనం ప్రారంభిస్తారు. పురపాలక సంఘం నూతన భవనం , రెవెన్యూ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. అనంతరం బాన్సువాడలో బహిరంగ సభలో పాల్గొంటారు.

టీసీ....కామారెడ్డి

................

బతుకమ్మచీరలు

రాష్ట్రంలో ఈ రోజు నుంచి 'ఊరూరా బతుకమ్మ ' చీరలను పంపిణీ చేస్తున్నారు. 85 లక్షల చీరలు ఇప్పటికే పంపిణీ కేంద్రాలకు అందచేశామని, ఈ పంపిణీ కార్యక్రమం ఈ నెల 14వ తేదీ నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చెప్పారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్లుండి నుంచి ముఖ్యమంత్రి అల్పాహార పథకం ప్రారంభమవుతుందని, ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు రంగారెడ్డి జిల్లాలో ఈ పథకాన్ని ప్రారంభిస్తారని కలెక్టర్లతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్ లో చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో ఎంపిక చేసిన పాఠశాలల 6 మంత్రులు , స్థానిక శాసనసభ్యులు , ప్రజా ప్రతినిధులు ప్రారంభిస్తారని ఆమె వివరించారు. నగర ప్రాంతాల్లో అక్షయ ఫౌండేషన్ , గ్రామీణ ప్రాంతాల్లో స్వయం సహాయలక సంఘాల సహకారంతో ఈ అల్పాహారం తయారవుతుందని శాంతికుమారి వివరించారు.

డెస్క్

.............

బీఆర్ఎస్ పార్టీ ఏ క్షణమైనా నిట్టనిలువునా చీలి పోయే ప్రమాదముందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు . కరీంనగర్ లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... ప్రధానమంత్రి రెండ్రోజుల పర్యటనలో భాగంగా తెలంగాణ అభివృద్ధి కోసం 20 వేల కోట్ల రూపాయలకు పైగా కేటాయించినందుకు ధన్యవాదాలు తెలిపారు . దీంతో

పాటు ప్రధానమంత్రి 9 ఏళ్లలో తెలంగాణ కోసం 9 లక్షల కోట్ల రూపాయల కు పైగా నిధులు ఖర్చు చేస్తూ అనేక అభివృద్ధి , సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు తన కొడుకును ముఖ్యమంత్రిగా చేయాలనే విషయాన్ని ప్రధాని మోదీ బయటపెట్టడంతో ఆ కుటుంబంలో చిచ్చు రగిలిందని అన్నారు. బీఆర్ఎస్ లో జరుగుతున్న పరిణామాలపై ఆ పార్టీ ఎమ్మెల్యేల్లో చర్చ జరుగుతోందని , ట్విట్టర్ టిల్లు నాయకత్వంలో ఎన్నికల్లోకి వెళితే... డిపాజిట్లు కూడా రావనే భయం పట్టుకుందన్నారు.

పిటిసి, కరీంనగర్

**TELANGANA-ECI REVIEW**

తెలంగాణలో ఎన్నికల సన్నద్ధతపై ఎన్నికల సంఘం (ఈసీఐ) పూర్తిస్థాయి సమీక్ష ప్రారంభించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి బృందం నిన్న సాయంత్రం హైదరాబాద్‌లో ఎన్‌ఫోర్స్ మెంట్ ఏజెన్సీలతో కీలక సమావేశం నిర్వహించింది. పోలీస్ రెవెన్యూ శాఖలతో సహా 20కి పైగా ఏజెన్సీలు ఎన్నికల సన్నాహకాలను కమిషన్ ముందు ప్రజెంటేషన్లు ఇచ్చాయి. గత సాయంత్రం దాదాపు 10 జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీలతో కమిషన్ సమావేశాలు కూడా నిర్వహించింది. ఎన్నికల సంఘం అట్టడుగు స్థాయిలో ఎన్నికల సంసిద్ధతను అంచనా వేసి తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలకు చెందిన జిల్లా ఎన్నికల అధికారులు పోలీసు సూపరింటెండెంట్‌లతో పాటు పోలీసు కమిషనర్‌లతో ఈ ఉదయం సమావేశం నిర్వహిస్తుంది. ఎన్నికల సంఘం బృందం ప్రజాస్వామ్య ఓటింగ్ ప్రక్రియలో అవగాహన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి రాష్ట్రంలోని ప్రముఖులు , వికలాంగులు యువ ఓటర్లతో కూడా సంప్రదింపులు జరుపుతుంది.

MSL

......................

అంగన్వాడీలు

అరకొర వేతనాలతో ఇబ్బంది పడుతున్న తమ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ అంగన్వాడీ టీచర్లు , సహాయకులు చేపట్టిన ఆందోళన కొనసాగుతోంది. అందులో భాగంగా ఈరోజు ఇచ్చిన ఛలో సెక్రటేరియట్ , ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు పిలుపు ఇచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ వస్తున్న వారిని పోలీసులు ముందస్తు చర్యగా అరెస్టు చేస్తున్నారు. గత నెల 12వ తేదీ నుంచి సమ్మె బాట పట్టిన అంగన్వాడీ టీచర్లు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , నెలకు 26 వేల రూపాయలు కనీస వేతన ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. వరంగల్ జిల్లా నుంచి చలో సెక్రటేరియట్ కు బయలుదేరిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్ట్ చేశారు . మ సమస్యలను పరిష్కరించకుండా అరెస్టు చేయడం పట్ల వారు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

పీటీసీ...వరంగల్

రెండు పడకల ఇళ్లు..నల్లగొండ

నల్లగొండ జిల్లా దేవరకొండలో నిర్మించిన రెండు పడకల ఇళ్లను విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి ప్రారంభించారు. జిల్లాలోని మల్లేపల్లి మండలంలో గృహలక్ష్మి పథక లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రెండు పడకల ఇళ్ల పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ఇంటి స్థలం కలిగి ఉన్న పేదలకు గృహ లక్ష్మి పథకం కింద 3లక్షల రూపాయలు అందచేస్తోందని చెప్పారు . నాంపల్లి మండలం నుంచి మల్లేపల్లి వరకు రెండు వరుసల రహదారికి మంత్రి శంకుస్థాపన చేశారు.

పీటీసీ...నల్లగొండ

.......................

కొత్త మండలాలు

నిర్మల్, వనపర్తి జిల్లాల్లో కొత్తగా మూడు మండలాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ మేరకు ప్రాథమిక నోటిఫికేషన్ జారీ చేసింది. నిర్మల్ జిల్లాలో 15 గ్రామాలతో మాలెగావ్, 12 గ్రామాలతో బెల్తారోడా కేంద్రాలుగా రెండు మండలాలు , వనపర్తి జిల్లాలో 8 గ్రామాలతో ఏదుల కేంద్రంగా ఒక మండలం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే 15 రోజులలోగా తెలియచేయాలని కోరింది.
డెస్క్

.................

**దసరా సెలవులు**

రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్థలకు ఈ నెల 13 వ తేదీ నుంచి 25 వరకు దసరా సెలవులు ప్రకటించింది. ఇంటర్మీడియట్ కళాశాలలకు మాత్రం 19వ తేదీ నుంచి సెలువులు వర్తిస్తాయని విద్యాశాఖ తెలిపింది. కాగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు గడువును ఈనెల 9వ తేదీ వరకు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు తెలిపింది.
**డెస్క్**

...

పాఠశాలలకు నిధులు

మంచిర్యాల జిల్లాలో పీఎంశ్రీ పథకం కింద జాతీయ స్థాయిలో ఎంపికైన 19 ప్రభుత్వ పాఠశాలలకు 16 లక్షల రూపాయల వంతున నిధులు మంజూరయ్యాయ. ఇందులో పాఠశాల భవనాల మరమ్మతులకు నాలుగున్నర లక్షల
రూపాయలు కేటాయించారు. మిగతా నిధులతో అదనపు తరగతి గదులు , సైన్స్ ల్యాబ్స్, ఫర్నీచర్, తదితర పరికరాలు సమకూరుస్తారు.
పీటీసీ..మంచిర్యాల

................

**సంగారెడ్డి...కలెక్టర్**

సంగారెడ్డి జిల్లాలో రేపటిలోగా కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ , నిర్ణీత గడువలోగా బతుకమ్మ చీరల పంపిణీ పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ శరత్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్లుండి ప్రారంభం కానున్న ముఖ్యమంత్రి అల్పాహార పథకానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా , మండల స్థాయి అధికారులకు టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. జిల్లాలోని 135 పట్టణ క్రీడా ప్రాంగణాలకు, 43 గ్రామీణ ప్రాంగణాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేయవలసి ఉంది.

పీటీసీ....సంగారెడ్డి

.................

విశ్వకర్మ యోజన

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిని ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా దేశంలోని 18 రకాల చేతివృత్తుల వారి జీవనోపాధి మెరుగుపడుతోందని ఆయా వర్గాల నుంచి హర్షం వ్యక్తమవుతోంది. దీనిపై స్వర్ణకారుల సంఘం వనపర్తి పట్టణ అధ్యక్షులు మోహనా చారి ఆకాశవాణి తో మాట్లాడుతూ......

బైట్

పీటీసీ...వనపర్తి

..................

మధ్య మానేరు ప్రాజెక్టు

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మధ్య మానేరు ప్రాజెక్టులో నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 27.50 టీఎంసీలు కాగా ప్రాజెక్టు నిర్మాణమైన తరువాత మొదటిసారిగా ఈ ఉదయానికి 27 టీఎంసీలకు చేరిందని ఈఈ రాజ్

కుమార్ తెలిపారు.  ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా ప్రాజెక్టులోకి  4 వేల క్యూసెక్కుల నీరు  చేరుతోంది. బ్యాక్ వాటర్ పరిసరాలను ప్రాజెక్టు అధికారులు పరిశీలించారు.
పీటీసీ....రాజన్న సిరిసిల్ల

………………

ఆయిల్ ఫెడ్

జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాలలో  200 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించే  పామాయిల్ కర్మాగారానికి వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి గత రాత్రి శంకుస్థాపన చేశారు. ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఈ కర్మాగారం వల్ల ప్రత్యక్షంగా   400 మందికి ,  పరోక్షంగా 1400 మందికి  మందికి ఉపాధి లభిస్తుందని ఈ సందర్భంగా చెప్పారు. రాష్ట్రంలిన 12 ప్రాంతాల్లో ఇలాంటి ర్మాగారాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయిల్   ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి,  ఎండీ సురేందర్ ,  అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహం తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.   డెస్క్

...............

పత్తి కొనుగోలు కేంద్రాలను,

కామారెడ్డి జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలను ఈ నెలాఖరులోగా ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.   జిల్లాలో  సుమారు 29 వేల   ఎకరాల్లో పత్తి సాగుకాగా,  దాదాపు   20 మెట్రిక్ టన్నుల దిగుబడి రాగలదని అధికారులు అంచనా వేశారని,  ప్రభుత్వం క్వింటాలుకు  7వేల 20 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించిందని చెప్పారు.  కాగా  ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు  బ్యాంకు ఖాతాలకు ఆధార్ నంబర్ ను అనసంధానం చేసుకోవాలని సూచించారు. మద్నూర్ మార్కెట్ కమిటీ పరిధిలో 7 జిన్నింగ్ మిల్లుల ద్వారా పత్తి కొనుగోలు జరుగుతుందని పేర్కొన్నారు.

పీటీసీ...కామారెడ్డి